# సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే




సత్తుపల్లి రూరల్ : ఎమ్మెల్యే మట్టా దంపతులకు గ్రామస్తుల సత్కారం, వేంసూరు : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 12 : రుద్రాక్షపలి గ్రామాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి మంగళవారం సందర్శించి గ్రామస్తులతో ప్రజా దర్బార్ నిర్వహించారు. గ్రామపెద్దలు రేషన్‌కార్డులు కావాలని, కొత్త పెన్షన్ ఇవ్వాలని, విద్యుత్‌లైన్‌ను పొడిగించాలని, అంగన్‌వాడీ భవనం నిర్మించాలని తదితర సమస్యలను ఆమె దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు దయానంద్ విజయ్‌కుమార్, పూచి చిలకమ్మ, జయరామ్, కందిమళ్ల ప్రసాద్, ముత్యాలు, గుర్రం వెంకటేశ్, వసంతరావు, చిరంజీవి, ప్రతాప్, వెంకటమ్మ పాల్గొన్నారు.

వేంసూరు, డిసెంబర్ 12 : తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, ప్రజాసమస్యలపై దృష్టి సారిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. మండలంలోని దుద్దేపుడి, భరణిపాడు, కందుకూరు, మర్లపాడు, అడసర్లపాడు, జయలక్ష్మీపురం గ్రామాల్లో మంగళవారం ఆమె పర్యటించి ఆయా గ్రామాల్లో తుపాన్ కారణంగా నష్టపోయిన వరి, మొక్కజొన్న, మిర్చి పంటలను పరిశీలించారు. జయలక్ష్మీపురంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పుచ్చకాయల సోమిరెడ్డి, కాసర చంద్రశేఖర్‌రెడ్డి, గొర్ల వెంకటప్పయ్యరెడ్డి, మందపాటి రాఘవరెడ్డి, గడిపర్తి శ్రీనివాసరావు, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వెల్ది జగన్మోహనరావు, గుర్నాథ్‌రెడ్డి, రామ్మోహన్, రమేశ్, బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు, రంజిత్‌కుమార్, జయలక్ష్మి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వైరారూరల్, డిసెంబర్ 12 : తాటిపూడి, గన్నవరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ బుధవారం ప్రారంభించనున్నారని కాంగ్రెస్ పార్టీ వైరా మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, హాజరు కావాలని కోరారు.

## కార్మికులకు మేలు చేసేది టీబీజీకేఎస్



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నాయకుడు మిర్యాల రాజిరెడ్డి

సత్తుపల్లి, రామవరం, డిసెంబర్ 12 : సింగరేణి కార్మికులకు మేలుచేసేది టీబీజీకేఎస్ అని సంఘం రాష్ట్ర కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అన్నారు. జేవీఆర్‌ఓసీలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సంఘ బాధ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీబీజీకేఎస్ ద్వారానే సమస్యలన్నీ పరిష్కారం జరిగాయని, సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ అండగా ఉందన్నారు. రానున్న సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు రజాక్, కాపు కృష్ణ, క్రాంతికుమార్, ఉపేంద్రచారి, రమేశ్‌బాబు, చెన్నకేశవరావు, మాధవరెడ్డి, విజేందర్, రామస్వామి, లింగమూర్తి, మురళీకృష్ణ, శ్రీనివాస్, సుధాకర్, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, శుక్రు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన ఉండాలి

తల్లాడ, డిసెంబర్ 12 : సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ రత్నమనోహర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పల్లెదవాఖాన వైద్యులు, సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కారేపల్లి, డిసెంబర్ 12 : ప్రజలు సీజనల్ వాధ్యులకు గురికాకుండా గ్రామాల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారులు బి.సురేశ్, తేళ్ల శ్రేష్టాసాఫల్య అన్నారు. పిహెచ్‌సీలో మంగళవారం నిర్వహించిన ఆశ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం 15నెలల లోపు చిన్నారులకు సంబంధించిన హెల్త్‌కిట్‌లను ఆశ కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## పురుగుమందు తాగి వ్యక్తి మృతి

పాల్వంచ, డిసెంబర్ 12: మండలంలోని కేశవాపురానికి చెందిన బండి శ్రీనివాస్ (48) పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పాల్వంచ రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. శ్రీనివాస్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి అందరూ నిద్రించిన తరువాత పురుగు మందు తాగాడు. తెల్లవారుజామున కుటుంబ సభ్యులు శ్రీనివాస్‌ను లేపేందుకు ప్రయత్నించగా లేవకపోవడంతో పక్కనే పురుగుమందు డబ్బా కనిపించింది. వెంటనే కుటుంబ సభ్యులు శ్రీనివాస్‌ను పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పాల్వంచ రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## దెబ్బ తిన్న పంటలను పరిశీలించిన అధికారులు

కారేపల్లి, డిసెంబర్ 12 : మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయశాఖ అధికారి కె.ఉమామహేశ్వరరెడ్డి మంగళవారం పరిశీలించారు. పోలంపల్లి పంచాయతీలోని మిరపతోటలను సందర్శించి తుపాన్ వల్ల నేలకొరిగిన మిరప మొక్కలను సరిచేయుట, కాయకుళ్లు, కొమ్మ కుళ్లుడు నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట ఏఈవో ప్రమీల రైతులు ఉన్నారు.

## విద్యార్థుల వన సమారాధన

కొణిజర్ల, డిసెంబర్12 : లక్ష్మీపురం ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థుల వనసమారాధన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యార్థులంతా నృత్యాలు, పాటలు, ఆటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎస్.కే.కరామత్‌అలీ, ఎస్‌ఎంసీ చైర్మన్ రవిచందర్, సోందుమియా, అంగన్‌వాడీ కార్యకర్తలు. గ్రామ సేవకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు మైనార్టీ గురుకుల విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కొణిజర్ల, డిసెంబర్12 : జాతీయ స్థాయి పోటీలకు అమ్మపాలెంలోని మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థి షేక్ ముబీన్ ఎంపికయ్యాడు. ఈ నెల 7, 8, 9 హన్మకొండలో జరిగిన 67వ రాష్ట్రస్థాయి పోటీల్లో ముబీన్ డిస్కస్‌త్రో, షాట్‌పుట్‌లో బంగారు పతకాలను సాధించి, ఈ నెల 14, 15, 16, 19 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగే జాతీయస్థాయి పోటీలలో ఎంపికయ్యాడు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.సైదులు, ఆర్‌ఎల్‌సీ ఎం.జె.అరుణకుమారి, విజిలెన్స్ ఆఫీసర్స్ సీతారాములు, జమీల్‌పాషా, పీఈటీ హరీష్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం సభ్యులు అభినందించారు.

## కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి

వైరాటౌన్, డిసెంబర్ 12 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్టేట్ శ్యాంపిల్ సర్వే కమ్ అసిస్టెంట్ యూనిట్ హైదరాబాద్ వారు మంగళవారం సందర్శించి కుష్టు వ్యాధికి సంబంధించిన రికార్డులను పరిశీలించి చికిత్స, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కుష్టువ్యాధి నివారణకు ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమాలను తెలిపారు. కార్యక్రమంలో బృందం సభ్యులు సకలరెడ్డి, లోకేందర్, నర్సింహారెడ్డి, లూర్దమ్మ, అరుణ, శాస్త్రి, భోజ్యానాయక్, ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి'

జూలూరుపాడు, డిసెంబర్ 12: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆశా డే సందర్భంగా ఆశ కార్యకర్తలతో మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యులు రాకేశ్, తేజస్విని, డీపీహెచ్‌ఎన్ అన్నమర్య, వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, రత్నకుమార్, రాధిక, సుభద్రమ్మ ఉన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీలో జేవీఆర్ విద్యార్థుల సందడి

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 12 : సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం బీఎస్సీ మూడవ సంవత్సరం విద్యార్థులకు స్టడీ విజిట్‌లో భాగంగా కల్లూరులోని కాకతీయ షుగర్ ఫ్యాక్టరీని క్షేత్రపర్యటనలో భాగంగా మంగళవారం సందర్శించారు. చక్కెర ఉత్పత్తిలో దశలు క్రషింగ్, జ్యూసింగ్, స్ఫటికీకారణ, బ్యాకింగ్ దశలను విద్యార్థులు తెలుసుకున్నారు. చక్కెర పరిశ్రమలో వ్యర్థాలైన మొలసిస్, ఫిల్టర్‌కేక్, బ్రౌన్ షుగర్ వంటి ఉపయోగాల గురించి అధ్యయనం చేశారు. ఇటువంటి క్షేత్రపర్యటనలు విద్యార్థుల్లో పాఠ్యాంశాల పట్ల మక్కువని నింపుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్‌కుమార్ అన్నారు.



కాకతీయ షుగర్స్ ఫ్యాక్టరీ సందర్శనలో విద్యార్థులు

## 19 నుంచి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన : డీఈవో



మాట్లాతున్న డీఈవో వెంకటేశ్వరచారి

పాల్వంచ, డిసెంబర్ 12: ఈ నెల 19, 20, 21 తేదీల్లో పాల్వంచలోని డీఏవీ పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు డీఈవో వెంకటేశ్వరచారి తెలిపారు. మంగళవారం డీఏవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రోజుల పాటు పాల్వంచలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు దాదాపు 500 వైజ్ఞానిక ఎగ్జిబిషన్లు తయారు చేసి ఉపాధ్యాయులతో సహా హాజరుకానున్నారని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి కచ్చితంగా ఒక ఎగ్జిబిషన్ ఉండాలని, భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పించామని, ప్రతి విద్యార్థి వారి వెంట బస చేసేందుకు స్వెటర్లు, దుప్పట్లు తీసుకొని రావాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు, ఎన్సీ ఎస్సీ జిల్లా కోఆర్డినేటర్ సంపత్, జిల్లా సైన్స్ సభ్యులు పూసపాటి సాయికృష్ణ, కిరణ్, ప్రకాశ్ పాల్గొన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

★ I, **BOJJA LILLY RAJESH** CHANGED MY NAME AS **BOJJA LILLY** W/o. BOJJA RAJESH, R/o. H.NO. 2-15, CHURCH ROAD SARAPAKA -507128, BK DIST
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | భారత ప్రభుత్వ రంగ సంస్థ

**అస్సెట్ రికవరీ శాఖ**
**#249/3RT, మొదటి అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038**

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) కు నిబంధన చూడండి)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

**రుణ గ్రహీత పేరు మరియు చిరునామా: 1) M/s శ్రీ బాలాజీ పాలీవిజన్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని ప్రొప్రైటర్: శ్రీ బొల్లపు సురేందర్ రెడ్డి,** ప్లాట్ నం. 194/5, ఫేజ్-II, చర్లపల్లి, హైదరాబాద్-500051. **ప్రొప్రయిటర్-కమ్-తనఖాదారు: 2) శ్రీ బొల్లపు సురేందర్ రెడ్డి తండ్రి రామిరెడ్డి,** ఫ్లాట్ నం. 303, 3వ అంతస్తు బాలాజీ హైట్స్, ఇం.నం. 10-79/12, ఫేజ్-I, సత్యనారాయణ కాలనీ, నాగారం, హైదరాబాద్-500051, **హామీదారు: 3) శ్రీమతి బొల్లపు సునీత భర్త బి. సురేందర్ రెడ్డి,** ఫ్లాట్ నం. 303, 3వ అంతస్తు, బాలాజీ హైట్స్, ఇం.నం. 10-79/12, ఫేజ్-I, సత్యనారాయణ కాలనీ, నాగారం, హైదరాబాద్-500051.

**స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 30-09-2023 నాటికి రూ. 1,19,05,848.98 పై. మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.**

**విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ**

**ఆస్తి-I:** శ్రీ బొల్లపు సురేందర్ రెడ్డికి చెంది ఉండి తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, మల్లెమడుగు రెవెన్యూ గ్రామంలోగల సర్వే నం. 45/^B/2లోని ప్లాట్ నం.2 (విస్తీర్ణం 190 చ.గజాలు) ప్లాట్ నం. 3 (విస్తీర్ణం 240 చ.గజాలు), ప్లాట్ నం. 4 (విస్తీర్ణం 240 చ.గజాలు)లపై మొత్తం 670 చ.గజాల విస్తీర్ణం ఖాళీ నివాస స్థలం. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.5, దక్షిణం: 30 అ.వెడల్పు రోడ్డు, తూర్పు: అమ్మకందారు భూమి & రైల్వే ట్రాక్, పడమర: ఇతరుల భూమి. సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 5869/2013, తేది: 24-08-2013, SRO కూసుమంచి.

**తేది: 11-12-2023 గూగుల్ కో-ఆర్డినేట్స్:17.306057, 80.152632 తదుపరి వివరాలకు సంప్రదించండి: 7093220343**

**రిజర్వు ధర: రూ.30,76,000/- బయానా: రూ. 3,07,600/- బిడ్ పెంపుదల: రూ. 30,800/-**

**ఇ-వేలం తేది మరియు సమయం: 29.12.2023, మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య**
**(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్ : www.mstcecommerce.com**

**బయానా దాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం వరకు**

**పై ఆస్తుల తనిఖీ తేది & సమయం: 20.12.2023న మ॥ 01.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య**

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు **https:"www.unionbankofindia.co.in, https:"www.mstcecommerce.com/ auctionhome/ ibapi/index.jsp"**లో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https:" www.mstcecommerce.com/ auctionhome/ibapi/index.jsp".** ఆసక్తిగల బిడ్డరు **అధీకృత అధికారులు:** 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, SR నగర్, హైదరాబాద్-500 038, తెలంగాణ వారిని సంప్రదించవచ్చును. మొబైల్ నం. 9391315006, 9849365426

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన**

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

**ప్రదేశం: హైదరాబాద్**

**అధీకృత అధికారి,**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.**